## క్లుప్తంగా

### 'రైతు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి'


మాట్లాడుతున్న ఏడీ మధు

**మందస:** రైతు భరోసా కేంద్రాల పరిధిలోని రైతులు కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లింగాల వెంకటమధు, వ్యవసాయాధికారి జి.నాగరాజు సూచించారు. పట్టణంలోని ఆర్బీకే-1లో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతేడాది 14 రైతు భరోసా కేంద్రాల పరిధిలో సీహెచ్‌సీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరో 15 ఆర్బీకేల పరిధిలో సీహెచ్‌సీలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కనీసం ఐదుగురు రైతులతో ఈ సంఘాలను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. అనంతరం సిరిపురం, గొడుగురంటి రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బల్లు జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

### 'కంటి ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం'


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**ఇచ్ఛాపురం రూరల్:** ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని కంటి వైద్య సహాయకుడు వి.కిరణ్ సూచించారు. మండలంలోని ధర్మవరం గ్రామంలో హెల్ప్ ఏజ్ ఇండియా ఆధ్వర్యంలో సోంపేట ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి సిబ్బంది శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మొత్తం 83 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్ట రుక్మిణి, పిట్ట బాలయ్య, పిట్ట హేమరాజు, పిట్ట విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

### తెప్పలకు సాహితీ రత్న పురస్కారం


తెప్పల కృష్ణమూర్తి

**కాశీబుగ్గ:** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ జన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు, కవి, రచయిత తెప్పల కృష్ణమూర్తికి తెలంగాణాకు చెందిన నవభారత నిర్మాణ సంఘం సాహితీ రత్న పురస్కారాన్ని అందించింది. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగు భాష వికాసానికి అంతర్జాలంలో రాసిన రచనలు, నవలలకు పురస్కారం అందజేశారు. ఆయనకు పలాసలో లలిత కళా రంజని, జన జాగృతి సభ్యులు, కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు.

### మంత్రి సీదిరి పరామర్శ


బాధితులతో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

**కాశీబుగ్గ:** వజ్రపుకొత్తూరు మండలం బెండి గ్రామంలో పిచ్చికుక్క దాడిలో గాయపడిన క్షతగాత్రులకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గురువారం రాత్రి పరామర్శించారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారికి ఖరీదైన వ్యాక్సిన్‌లు వేయించారు. ఆయనతో పాటు అధికారులు, నాయకులు ఉన్నారు.

### 'అభియోగాలు అవాస్తవం'

**కాశీబుగ్గ:** కాశీబుగ్గ వైశ్య సంఘం పూర్వ అధ్యక్షుడు కోట్ని రమేష్‌పై కొంతమంది చేస్తున్న అభియోగాలు అవాస్తవమని ఆ సంఘం సభ్యులు అన్నారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2011 నుంచి 2016 వరకు అధ్యక్షునిగా సక్రమంగా పనిచేశారని పేర్కొన్నారు. అతనిపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని నిజనిర్ధారణ కమిటీలో వెల్లడైందని తెలిపారు. సమావేశంలో సంఘ పెద్దలు కేవీ గోపాల్, కోట్ని విజయ్, బరాటం కాశీ, పెంట శ్రీను, బెల్లాల శ్రీనివాస్, వైశ్యరాజు రాజు, టీవీఎస్ గుప్తా, ఎరుకోల సుధాకర్, పొట్నూరు మల్లిఖార్జునరావు, కొంచాడ డిల్లీ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రామారావు

**ఇచ్ఛాపురం రూరల్:** మండలంలోని బిర్లంగి, మశాఖపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో కె.రామారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మస్టర్లు తనిఖీ చేశారు. 18 ఏళ్లు నిండినవారు మాత్రమే పనులకు రావాలని, వేతనదారులకు బదులుగా వేరే వ్యక్తులు పనికి వస్తే క్షేత్ర సహాయకునిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పని ప్రదేశంలో మంచినీరు ఉంచాలని, సమయపాలన ఉండాలని సూచించారు.

# గృహయోగం


టెక్కలి జగతిమెట్ట సమీపంలోని జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న దృశ్యం

- శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు
- ఉగాది నాటికి ప్రారంభానికి చర్యలు
- ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు

**టెక్కలి:** ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్, జగనన్న కాలనీల్లో రికార్డు స్థాయిలో ఇళ్ల స్థలాలు అందించిన విషయం తెలిసిందే. దీనితో పాటు సొంత స్థలాల్లో ఇళ్లు కట్టుకునేవారికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తోంది. ఇలా నిర్మితమవుతున్న ఇళ్లను ఉగాది నాటికి ప్రారంభించేందుకు గృహ నిర్మాణ శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుతం వైఎస్సార్ జగనన్న కాలనీలతో పాటు సొంత ఇంటి స్థలాల్లో హౌసింగ్ రుణాలతో చేపడుతున్న ఇంటి నిర్మాణాల శరవేగంగా జరుగుతున్నాయి.

**టెక్కలి నియోజకవర్గంలో..**

టెక్కలి నియోజకవర్గంలోని టెక్కలి, కోటబొమ్మాళి, నందిగాం, సంతబొమ్మాళి మండలాల్లో ఉగాది నాటికి సుమారు 4,422 ఇళ్లను పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే 2,950 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలిన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

**టెక్కలి మండలంలో...**

టెక్కలి మండలంలో మొత్తం 25 వైఎస్సార్ జగనన్న లే అవుట్లలో 1,626 స్థలాలు మంజూరుతో పాటు హౌసింగ్ రుణాలు అందజేశారు. వీటితో పాటు సొంతంగా ఇంటి స్థలం ఉన్న 1,260 మంది లబ్ధిదారులకు హౌసింగ్ రుణాలు మంజూరు చేశారు. ఇక్కడ ఉగాది నాటికి 1,496 ఇళ్లు లక్ష్యం కాగా, ఇప్పటికే 1,061 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు.

**నందిగాం మండలంలో...**

ఈ మండలంలో మొత్తం 35 వైఎస్సార్ జగనన్న లే అవుట్లలో 1,538 స్థలాలు మంజూరుతో పాటు హౌసింగ్ రుణాలు అందజేశారు. వీటితో పాటు సొంతంగా ఇంటి స్థలం ఉన్న 980 మంది లబ్ధిదారులకు హౌసింగ్ రుణాలు మంజూరు చేశారు. ఉగాది నాటికి 1,065 లక్ష్యం కాగా, ఇప్పటికే 672 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు.

**కోటబొమ్మాళి మండలంలో...**

ఇక్కడ మొత్తం 38 వైఎస్సార్ జగనన్న లే అవుట్లలో 1,280 స్థలాలు మంజూరుతో పాటు హౌసింగ్ రుణాలు అందజేశారు. వీటితో పాటు సొంతంగా ఇంటి స్థలం ఉన్న 848 మంది లబ్ధిదారులకు హౌసింగ్ రుణాలు మంజూరు చేశారు. ఉగాది నాటికి 1,115 లక్ష్యం కాగా, ఇప్పటికే 751 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు.

**సంతబొమ్మాళి మండలంలో...**

ఈ మండలంలో మొత్తం 32 వైఎస్సార్ జగనన్న లే అవుట్లలో 1,198 స్థలాలు మంజూరుతో పాటు హౌసింగ్ రుణాలు అందజేశారు. వీటితో పాటు సొంతంగా ఇంటి స్థలం ఉన్న 548 మంది లబ్ధిదారులకు హౌసింగ్ రుణాలు మంజూరు చేశారు. ఉగాది నాటికి 746 లక్ష్యం కాగా, ఇప్పటికే 466 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేశారు.

**లక్ష్యం మేరకు నిర్మాణాలు**

ఉగాది నాటికి నియోజకవర్గంలో లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి, గృహ ప్రవేశాలకు ప్రత్యేక దృష్టి సారించాం. ఇప్పటికే దిగువ స్థాయి అధికారులతో పర్యవేక్షణ చేస్తున్నాం. ఉగాది రోజున పెద్ద ఎత్తున గృహ ప్రవేశాలు జరగనున్నాయి.

– పి.వి.జోగారావు, గృహ నిర్మాణ శాఖా ఈఈ, టెక్కలి

## 18న ప్రత్యేక లోక్ అదాలత్

- జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ


సమీక్ష నిర్వహిస్తున్న జడ్జి హరిప్రియ

**కోటబొమ్మాళి:** స్థానిక కోర్టులో ఈనెల 18న ప్రత్యేక లోక్ అదాలత్ ఏర్పాటు చేయనున్నట్లు నరసన్నపేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జి(కోటబొమ్మాళి కోర్టు ఇన్‌చార్జి జడ్జి )సి.హరిప్రియ తెలిపారు. ఈ మేరకు న్యాయవాదులు, పోలీసు అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో ప్రత్యేక రెండో తరగతి మెజిస్ట్రేట్ సీపాన భాస్కరరావు, ఎస్ఐలు షేక్ మహ్మద్ అలీ, యు.మధుసూదనరావు, బార్ అధ్యక్షుడు డి.నరసింహమూర్తి, న్యాయవాదులు కె.కృష్ణమూర్తి, పి.అర్జునరావు, ఎస్.శ్రీధర్‌రాజు, ఎస్.ధర్మారావు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు అండగా ప్రభుత్వం


మందస: బాలకృష్ణకు పింఛన్ అందజేస్తున్న దృశ్యం

**మందస:** కిడ్నీ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డు మెంబర్, ఉద్దాన అభివృద్ధి వేదిక ప్రతినిధి బత్తిని లక్ష్మణ్ అన్నారు. మండలంలోని ఉద్దాన ప్రాంతమైన భేతాళపురం గ్రామంలో కిడ్నీవ్యాధితో బాధపడుతున్న బత్తిని బాలకృష్ణకు రూ.10 వేల పింఛన్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దానానికి ఎంతో మేలు చేశారన్నారు. ఇటీవల హరిపురంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న డయాలసిస్ కేంద్రానికి రెండు బెడ్లు మంజూరు చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమ్మరి కూర్మారావు, వీఆర్వో బడియా గణపతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జుత్తు పాపారావు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం:** కిడ్నీ రోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పట్టణంలోని కొండపోలమ్మ కాలనీకి చెందిన పొందూరు రాము గత కొంతకాలంగా కిడ్నీవ్యాధితో బాధపడుతున్నారు. దీంతో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేలు పింఛన్ మంజూరు చేసింది. పింఛన్‌ను లబ్ధిదారుడికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## భౌతికశాస్త్రం బుక్‌లెట్ విడుదల


బుక్‌లెట్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

**ఇచ్ఛాపురం రూరల్:** మండలంలోని బిర్లంగి ఉన్నత పాఠశాల ఫిజిక్స్ ఉపాధ్యాయుడు అంపోలు రాజేశ్వరరావు రూపొందించిన పదో తరగతి భౌతిక శాస్త్రం బుక్‌లెట్‌ను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ నరేంద్రనాథ్ పట్నాయక్ విడుదల చేశారు. పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో, ముఖ్యమైన ప్రశ్నలు, జవాబులతో రాజేశ్వరరావు రూపొందించిన పుస్తకం ఎంతో ఉపయోగకరమన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం వాసంతి పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ పాడి, అభి బెహరా, రాజు, వెంకట్, అశోక్, రాజేష్, సంధ్య, వాణి, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

### సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రం


సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం


**టెక్కలి:** ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలనాధికారి విభాగంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. టెక్కలి డివిజన్ పరిధిలోని టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట, సారవకోట తదితర మండలాల నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీలతో పాటు ఇద్దరు ఎమ్మెల్యేలు కలిపి మొత్తం 162 మంది ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.


### 'విద్యార్థులు ఇష్టపడి చదవాలి'


మాట్లాడుతున్న జెడ్పీటీసీ యశోద

**సోంపేట:** పదో తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద ఆకాంక్షించారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి రూ.10 వేల నగదు అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చల్లా వాసుదేవ, హెచ్‌ఎం జి.తేజావతిరావు తదితరులు పాల్గొన్నారు.

## 'సీతంరాజు సుధాకర్‌ను గెలిపించండి'


టెక్కలి: ప్రచారం నిర్వహిస్తున్న చింతాడ మంజు తదితరులు


ఇచ్ఛాపురం రూరల్: పట్టభద్రులకు కరపత్రాలు అందిస్తున్న ఎంపీపీ పుష్ప తదితరులు

**టెక్కలి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు కోరారు. ఈ మేరకు టెక్కలిలో పలువురు పట్టభద్రులను శుక్రవారం కలిశారు. ఆమెతో పాటు చింతాడ గణపతి, ధవళ నాగేశ్వరరావు, రవికుమార్ గాంధీ, ధవళ కృష్ణ, చింతాడ పార్వతీశం, కుర్మాన కృష్ణారావు, చింతాడ జోగారావు ఉన్నారు.

**కవిటి:** వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బి.పద్మావతి కోరారు. ఈ మేరకు సహలాల పుట్టుగ, దూగానపుట్టుగ, బి.గొనపపుట్టుగ పంచాయతీల్లో గ్రాడ్యుయేట్లను మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జల్లు యుగంధర్, పి.నేతాజీ, దేవరాజ్ సాహూ, వై.నీలయ్య, పి.నీలాచలం, వజ్జ ప్రసాద్, సంతోష్, పి.ఈశ్వరరావు, దుద్ది ధర్మారావు, జి.రవిప్రధాన్, బడ్డాయి మురళి, నల్లాన శ్రీను పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం రూరల్:** ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని ఎంపీపీ బోర పుష్ప కోరారు. మండలంలోని జగన్నాథపురం, టి.బరంపురం, అరకభద్ర, కొత్త శాసనాం గ్రామాల్లోని పట్టభద్రుల ఓటర్లను శుక్రవారం కలిసి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమ రెడ్డి, సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ ఎం.చక్రవర్తిరెడ్డి, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ కారంగి మోహనరావు, దక్కత నూకయ్యరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పిట్ట ఆనంద్, రంగాల జానీ, రాంపత్ని చిట్టిబాబు, లోపింటి దీనబందురెడ్డి, కాళ్ల నారాయణ, రంగాల కృష్ణారెడ్డి, మంగి హేమావతిరెడ్డి, బతకల మోహన దాసు, సాడి గురుమూర్తి పాల్గొన్నారు.

**నందిగాం:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని ఎంపీపీ ఎన్.శ్రీరామ్మూర్తి కోరారు. మండలంలోని గొల్లూరు, చిన్నారి గోకర్లపల్లి, రాంపురం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ కురమాన బాలకృష్ణారావు, ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబోడి విష్ణు, తిర్లంగి వెంకట్రావు, బి.హిమగిరి, జె.లక్ష్మణరెడ్డి, ఆర్.నాగరాజు, టి.వెంకట్రావు, పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం:** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణమణి, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, సచివాలయాల కన్వీనర్ సాలిన డిల్లీ తదితరులు పాల్గొన్నారు.

**కంచిలి:** మండలంలోని పెద్దశ్రీరాంపురం, మఠం సరియాపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరుపున వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, సచివాలయ గృహ సారథుల మండల కన్వీనర్ కొణపల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**కాశీబుగ్గ:** వైఎస్సార్‌సీపీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ వైస్ చైర్మన్ బోర కృష్ణారావు కోరారు. ఈ మేరకు పలాస ఆర్టీసీ కాంప్లెక్సులో ఉన్నటువంటి ఉద్యోగులు, పట్టభద్రులకు ప్రచార పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, చిగురువలస జగదీశ్వరరావు, బదకల పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

### ● బేటీ బచావో.. బేటీ పడావో



ఆడపిల్లలను రక్షించాలని వక్తలు పేర్కొన్నారు. మండలంలోని వీరగున్నమ్మపురం సమీపంలో ఉన్న కేజీబీవీలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సమాజంలో ఆడ పిల్లలను రక్షించుకొని, వారిని చదువుకోనివ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మద్దిల సంపత్‌రావు, ప్రత్యేకాధికారి రఘుపాత్రుని వాసంతి, హెల్త్ ఎడ్యుకేటర్ డి.మంగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ బి.భాగ్య తదితరులు పాల్గొన్నారు.

– మందస

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన


పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో సీతారామమూర్తి

**మందస:** పట్టణంలోని శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పలాస రెవెన్యూ డివిజనల్ అధికారి తమరాల సీతారామమూర్తి శుక్రవారం పరిశీలించారు. ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు పాఠశాలలో 11, 12 పోలింగ్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. 11వ పోలింగ్ కేంద్రంలో 713, 12వ కేంద్రంలో 710 మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకుంటారని అధికారులు తెలియజేశారు. అనంతరం స్పెషల్ అధికారి బి.లవరాజు సైతం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వారితో పాటు తహసీల్దార్ బడే పాపారావు, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, ఎంఆర్ఐ ఎస్.చిన్నారావు తదితరులు ఉన్నారు.

## ప్రచార పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**కోటబొమ్మాళి:** పట్టభద్రులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ ప్రచార పోస్టర్‌ను పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు శుక్రవారం ఆవిష్కరించారు. పార్టీ అభ్యర్థులు గెలిచేలా నాయకులంతా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ తర్ర కామినాయుడు, నాయకులు కింజరావు అప్పన్న, దుక్క రామకృష్ణ, అనపాన బాలకృష్ణ, చుక్క లోకనాథం, ఇర్రి చిరంజీవి, సింగూరు నారాయనరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పూజలు


కవిటి: చక్రధర పెరుమాళ్‌స్వామి కల్యాణోత్సవ శోభ


నందిగాం: అగస్త్యేశ్వర స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**నందిగాం:** స్థానిక ఉమా అగస్త్యేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా అభిషేకాలతో పాటు 11 మంది దంపతులతో మహాన్యాస పూర్వక ఏకదశవార మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ, రుద్రహోమం, పూర్ణాహుతి తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**కవిటి:** మండలంలోని బెజ్జిపుట్టుగలో వెలసిన శ్రీదేవీ, భూదేవీ సమేత చక్రధర పెరుమాళ్ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజైన శుక్రవారం చక్రధర స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. సింహాచలంకు చెందిన వేదపండితుడు ముప్పిరాల నారాయణమూర్తి బృందంచే ఆలయ అనువంశిక ధర్మకర్తలు పి.కృష్ణారావు, పి.శ్రీరాంబాబు, పి.విజయకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

**కవిటి:** మండలంలోని కె.తొత్తిడిపుట్టుగలో నూతనంగా నిర్మించిన చింతామణి అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. వేడుకల్లో భాగంగా అమ్మవారిని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ శుక్రవారం దర్శించుకున్నారు.

## కుర్చీలు వితరణ

**కాశీబుగ్గ:** పలాసలో ఉన్నటువంటి ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహానికి లయన్స్ క్లబ్ ఆఫ్ పలాస-కాశీబుగ్గ సభ్యులు రూ.6 వేల విలువైన కుర్చీలను వితరణ చేశారు. లయన్స్ పీడీజీ, మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం భార్య లలిత జయంతి సందర్భంగా వితరణగా శుక్రవారం అందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నెమలిపురి అప్పారావు, కార్యదర్శి తమ్మినాన మాధవరావు, పూర్వ అధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ యాదవ్, డాక్టర్ ఆర్.ఆనందరావు, డాక్టర్ తెప్పల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**బెంచీలు వితరణ**

**టెక్కలి:** పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి, న్యాయస్థానం సముదాయాలకు విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సిమెంట్ బెంచీలను వితరణగా అందజేశారు. ఆర్.రామచంద్రరావు, డి.వీరాస్వామిరెడ్డి, జీ.వి.రెడ్డి మాస్టారు అందజేసిన 9 సిమెంట్ బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎన్.సూర్యారావు, ఆర్‌ఎంవో శ్రీరాములు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.